


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 19 మార్చి 2025 12 పేజీలు


# ఆశల పంట ఆవిరై..
# రైతుల కంట కన్నీరై..



- అడుగంటిన భూగర్భ జలాలు
- ఎండిన పంట పొలాలు
- ఆందోళనలో అన్నదాతలు




సూర్య కోనరావుపేట

రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి సాగునీరు లేక ఆశల పంటలు ఆవిరైపోతున్నాయి. దీంతో ఎండిన పంటలు పశువులకు మేతగా మారాయి. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ ధర్మారం, మల్కాపేట, మర్తన్నపేట, నాగారం, పల్లిముక్త,సుద్దాల ,కనగర్తి పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి పంటలు ఎండిపోతున్నాయి. 2లో

# దర్జాగా ఇందిరమ్మ స్థలాల కబ్జా

- లబోదిబోమంటున్న అసలు పట్టాదారులు
- ఒక్కో ప్లాట్‌కు మూడు నుంచి ఐదు లక్షల వసూలు
- ముస్తాబాదులో కొంతమంది వ్యక్తుల దందా
- రాజకీయ ఒత్తిళ్లతో చర్యలకు వెనుకంజ





సూర్యముస్తాబాద్

గతంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై కొందరు వ్యక్తులు కన్నేశారు. రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై అక్రమాలకు తెరలేపారు. నకిలీ పట్టాలు సృష్టించి స్థలాలను కబ్జా చేస్తున్నారు. తర్వాత వాటిని ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో కొందరు చేస్తున్న నయా దందా. పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఆదుకోవాల్సిన వ్యక్తులే అక్రమాలకు పాల్పడుతుండడంతో లబ్ధిదారులు ఎదురు తిరుగుతున్నారు.లబ్ధిదారుల స్థలాలను కనీసం నోటీసులు ఇవ్వకుండా ఇతరులకు ఎలా కట్టబెడతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇందిరమ్మ కాలనీలో కాంగ్రెస్ హయంలో పేదలకు 120 గజాల చొప్పున ఇళ్ల స్థలాలను కేటాయించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అక్కడ కొంతమంది లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోలేదు. కొందరు పునాదులు నిర్మించుకొని వదిలేశారు.తర్వాత బి ఆర్ ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కెసిఆర్ నగర్ కాలనీలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల రావడంతో ఇందిరమ్మ (మిగతా 2లో)

రోగుల పట్ల

# బాధ్యతగా వ్యవహరించాలి

- ఆసుపత్రి మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి చేయండి
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



సూర్య-గోదావరిఖని:

పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే రోగుల విషయంలో వైద్యులు, సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు (మిగతా 2లో)

# టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



# ఆశల పంట ఆవిరై....రైతుల కంట కన్నీరై

**సూర్య కోనరావుపేట**


భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు,బావులు వట్టిపోయాయి.రైతులు సాగునీటి కోసం లక్షలు ఖర్చు చేసి భగీరథ ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది.పక్కనే మిడ్ మానేర్, మల్కపేట రిజర్వాయర్లు ఉన్న రైతులకు సాగునీటికి తిప్పలు తప్పడం లేదు.అధికారులు ముందు చూపుతో గ్రామాల్లోని ఊర చెరువులు నింపితే బావుల్లో కొంత నీరు ఉండేదని అధికారులకు నాయకులకు చెప్పిన పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.మండల వ్యాప్తంగా 17 వేల ఎకరాల పైచిలుకు వరి పంటను సాగు చేశారని ,బావులు ఎండిపోయి సాగునీరు లేక చాలా మంది రైతుల పంటలు ఎండిపోయాయని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.ధర్మారం గ్రామ ఊర చెరువు తూము లీకేజీ తో నీళ్లన్నీ వృధాగా పోయాయి. ఏడాది క్రితమే సంబంధిత అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని గ్రామ రైతులు ఆరోపిస్తున్నారు. మల్కపేట రిజర్వాయర్ నుండి గ్రామ చెరువును నింపితే మల్కపేటతో పాటు ధర్మారం,నాగారం పలు గ్రామ రైతుల బావుల్లో నీళ్లుండేవని అన్నదాతలు తెలిపారు.ఇటీవల ప్రభుత్వ విప్ మల్కపేట రిజర్వాయర్ సందర్శనకు వచ్చినపుడు రైతుకు ఆయన దృష్టికి తీసుకెళ్లగా మల్కపేట గ్రామ చెరువును నింపాలని ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు.అయినా అధికారులు




పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులచే ఎండిపోయిన పంటలను అంచనా వేయించి నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# దర్జాగా ఇందిరమ్మ స్థలాలా కబ్జా







(మొదటి పేజి తరువాయి)

స్థలం లో ఇంటి నిర్మాణం ప్రక్రియ నిలిచిపోయింది. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు ఇళ్ల స్థలాలపై కన్నేశారు. ఈ ప్రాంతంలో డిమాండ్ పెరగడంతో అక్రమాలకు తెరదీశారు. ఎలాగైనా కొట్టేయా లని ఉద్దేశంతో నకిలీ పట్టాలు సృష్టించారు. ఒక్కో ఫ్లాట్ రూపాయలు 3 లక్షల నుంచి 5 లక్షల వరకు అమ్ముకుంటున్నారు. కొంతమంది వ్యక్తులు 2,3 చొప్పున స్థలాలు కాజేసి సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ శాఖలో కొందరు ఉద్యోగులు దందాకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన ఓ తహసిల్దార్ సంతకాలు ఫోర్జరీ చేసి పట్టాలు సృష్టించినట్లు సమాచారం. కాలనీలో పలుచోట్ల 200 నుండి 300 గజాల లలో ఇళ్ల నిర్మాణం చేసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. వాస్తవంగా కాలనీలో ఇప్పటివరకు స్థలాలు పొందిన పేదలు పునాదులు వేసుకోలేని పరిస్థితిలో ఉంటే.. భారీ ఖర్చులతో ఇల్లు నిర్మించుకుంటున్నారా అనే అనుమానాలు కలుగుత^ున్నాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అప్పుడు ఇల్లు కట్టుకొని లబ్ధిదారులు ఆర్థికంగా ఇప్పుడు మెరుగుపడి వారికి కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణం చేపడుతుంటే సంబంధిత అధికారి తనపై అధికారి ఇల్లు నిర్మించుకోవద్దని చెప్పడం విడ్డూరంగా ఉంది.లబ్ధిదారునికి కేటాయించిన స్థలం రద్దు అయితే లబ్ధిదారిని లిస్టులో ఉన్న అన్ని స్థలాలు రద్దు కావాలి.సంబంధిత అధికారి లబ్ధిదారునికి కేటాయించిన స్థలం జన్యు అని చెప్పి ఇంటి నిర్మాణం చేపట్టుకోమని చెప్పగా లబ్ధిదారుడు ఇంటి నిర్మాణాన్ని చేపట్టగా కొద్ది గంటల సమయంలోనే సంబంధిత అధికారిపై రాజకీయ ఒత్తిల్లు తెగ సంబంధిత అధికారి లబ్ధిదారునికి ఇంటి నిర్మాణ ప్రక్రియను ఆపవేయడం చర్చనీ యంగా మారింది .లబ్ధిదారునికి కేటాయి ంచిన స్థలంలో ఇల్లు నిర్మించేలా పర్మిషన్లు ఇచ్చి ఫోర్జరీ సంతకాలతో ఉన్న పట్టాలను తొలగించి సంబంధిత అధికారిపై చర్యలు తీసుకొని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు

# ప్రజా సమస్యలు పట్టని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**- చెక్కులు పంచడంలో ఎమ్మెల్యే జాప్యం.... - కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**

తనను ఎన్నుకున్న ప్రజల బాగోగులు, సమస్యలు, పట్టించుకోకుండా హైదరాబాద్ లో ఉంటూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాలక్షేపం చేస్తున్నారని, ఆయనకు ప్రజా సమస్యలు పట్టవా అని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం హుజురాబాద్ లో ఆయన గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ హుజురాబాద్ ప్రజలు ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డి ని ఎన్నుకుంటే హుజురాబాద్ సమస్యలను పట్టించుకోకుండా పార్టీ అధినేత కేసిఆర్ ప్రాపకం కోసమే కౌశిక్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని అన్నారు. ఎమ్మెల్యే ప్రవర్తన చూసి ప్రజలు ఆయనను అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వార్డు మెంబర్ కు ఎక్కువ ఎమ్మెల్యే కి తక్కువ అని అన్నారు. హుజురాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెడితే ఎమ్మెల్యే మాత్రం చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. స్థాయి గురించి మాట్లాడే కౌశిక్ రెడ్డి నీ స్థాయి ఏంటో తెలుసుకోవాలని, సొంత ఇమేజ్ తో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని, అది గమనించాలని ఆయన హితవు




పలికారు. ఇదే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కేసీఆర్ గురించి ఏమన్నాడో సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని, వాటిని గుర్తు చేసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకపోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవాడా అని, అప్పుడు మీ పరిస్థితి ఎంటో ఆలోచించుకోవాలని అన్నారు. ఇంకోసారి ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే కమలాపూర్ లో కౌశిక్ రెడ్డికి పట్టిన గతే హుజురాబాద్ లో పడుతుందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కు వెయ్యికోట్ల నిధులు ఎందుకు తీసుకురాలేదని ఆయన ప్రశ్నించారు....? ప్రభుత్వంలో ఉన్నప్పుడు పనిచేయడం చేతకాక, చేసేవారి మీద నిందలు వేస్తున్నడాని, అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని అన్నారు. జర్నలిస్టుల గురించి కౌశిక్ రెడ్డి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని, గతంలో హుజురాబాద్ లో రిపోర్టర్ ను బూతులు తిడుతూ, కొట్టిన వీడియోలు, రైతులను, అధికారులను అన్న మాటలు సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని, కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి జర్నలిస్టు సంఘాలకు తెలుసునని అన్నారు. అభివృద్ధిపై సోయిలేని కౌశిక్ రెడ్డి కనీసం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల గురించి కూడా ఆలోచించడం లేదని సకాలంలో పంచాల్సిన సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఒక్క రోజు ముందు పంచితే లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం, మేము ఆలోచిస్తే తన రాజకీయ లబ్ది కోసం పేద ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని, ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు చేస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొలిపాక శంకర్, గూడూరు స్వామి రెడ్డి, నేరెళ్ల మహేందర్ గౌడ్, రమేష్ గౌడ్, కిరణ్ రెడ్డి, మిడిదొడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

(మొదటి పేజి తరువాయి)

మంగళవారం ఆయన రామగుండం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు, ప్రస్తుత ఆసుపత్రిలోని అంతర్గత మరమ్మత్తు పనులను, వీర్లపల్లి లోని ఈశ్వర కృప వృద్ధాశ్రమం, తబిత ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వస్తున్న రోగులకు అందుతున్న సేవల వివరాలను తెలుసుకున్నారు. ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, ఆసుపత్రి లోపల చేపడుతున్న అంతర్గత మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో వృద్ధులకు అవసరమైన వస్తువుల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రామగుండం పట్టణంలోని లోని తబిత ఆశ్రమాన్ని పరిశీలించి తబిత ఆశ్రమంలో ఆగిన భవన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి ను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఇతర అధికారులు ఉన్నారు.

# టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




టీబీ వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానం ఉన్న వారంతా టీవీ పరీక్ష చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మెట్రోసెమ్ సంస్థ ఆధ్వర్యంలో టీవీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం మొహతాజ్ ఖానాలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే టీబీని గుర్తించి మందులు వాడితే సులభంగా నయమవుతుందని అన్నారు. అన్ని ప్రభుత్వాస ుపత్రిలోనూ టీబీ పరీక్ష అందుబాటులో ఉందని తెలిపారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి టీబీ తొందరగా వ్యాపిస్తుందని, అందువల్ల సమతుల పోషకాహారం తీసుకోవాలని సూచించారు.టీబీ వ్యాధి పరీక్షలకు ప్రైవేట్ ఆసుపత్రిలో రూ. 15 వేల వరకు ఖర్చు అవుతుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పరీక్ష ఉచితంగా చేయడంతో పాటు మందులు అందిస్తారని తెలిపారు. ప్రభుత్వం తరఫున ప్రతి నెలా టీబీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న రూ.1000 పోషకాహారానికి వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమ అమలు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ రిజిస్టరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, టీబి ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్, ఇమినైజేషన్ ఆఫీసర్ సాజిద, పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలంని ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టి ఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా సిపి చాంబర్లో కలిసి శాలువా పూల గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసి హృదయపూర్వక ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి టీఎన్జీవో కార్యవర్గ సభ్యులను పరిచయం చేసి మాట్లాడుతూ ఉద్యోగులకు మీ ఆశీస్సులు ఉండాలి అన్నారు.ఈ సందర్భంగా గౌరవ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం సానుకూలంగా స్పందిస్తూ పోలీస్ రిలేటెడ్ న్యాయబద్ధమైన ఉద్యోగుల సమస్యలు నా దృష్టికి తీసుకురండి పరిష్కరిస్తానన్నారు. సానుకూలంగా స్పందించిన గౌరవ సిపికి టీఎన్జీవోల సంఘం హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి తో పాటు జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర సంఘ నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి మహేష్ పట్టణ అధ్యక్షులు రాజేష్ భరద్వాజ్ కర్ణాకర్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి శంకరయ్య పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 19 మార్చి 2025



# బీసీ రిజర్వేషన్ల పెంపును కేంద్ర ఆమోదించాలి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

**సూర్య సిరిసిల్ల టౌన్**



విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాలలో బీసీలకు 29 శాతం నుంచి 42% రిజర్వేషన్లు పెంచుతూ సోమవారం రోజున అసెంబ్లీలో ఆమోదం పొంది న బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఆమోదం తెలుపాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు.మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం,బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం పొందడం పట్ల టపాసులు పేల్చి,సీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బీసీ కులగణనలో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో తీర్మానం చేసి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నదని గుర్తు చేశారు.చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ శ్రీనివాస్ లకు బీసీ సంక్షేమ సంఘం పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు అన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు పలికిన బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, సిపిఐ పార్టీలకి పర్శ హన్మాండ్లు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఇక్కడ పూర్తి చేశారని, తెలంగాణ రాష్ట్రానికి చెందిన బిజెపి మంత్రులు, ఎంపీలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఒప్పించి 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడానికి బాధ్యత తీసుకోవాలని పర్శ హన్మాండ్లు విజ్ఞప్తి చేశారు.బీసీ బిల్లు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పైనే ఉన్నదని పర్శ హన్మాండ్లు అన్నారు.ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలోనే బీసీ బిల్లును పార్లమెంటులో ఆమోదింప చేయాలని కోరారు. లేనియెడల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని పర్శ హన్మాండ్లు అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము ముదిరాజ్,పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ,యాదవ సంఘం అధ్యక్షుడు జగ్గని మల్లేష్ యాదవ్, నాయి బ్రాహ్మ ణ సంఘం నాయకులు సమ్మెట రవి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఇల్లంతకుంట తిరుపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బిసి సంక్షేమానికి పెద్దపీట

**- బీసీ రిజర్వేషన్ బిల్లు అమలుపై సంబరాలు**

**సూర్య కోనరావుపేట**



బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కావడంపై కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారంసంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం గొప్ప విషయమని అన్నారు.గత ప్రభుత్వం బీసీలను అనగదొక్కిందని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు చేసిందని అన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాల్లపల్లి ప్రభాకర్,డైరెక్టర్లు వెంగలి వెంకన్న,మల్లారెడ్డి,పాషా,నాగరాజు,నాయకులు పల్లె రవీందర్ రెడ్డి,బొర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తిలో బి సి వర్గాల సంబరాలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో 42% బీసీలకు రిజర్వేషన్ ప్రకటించడం పట్ల సంబరాలు చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటీ రామస్వామి మాట్లాడుతూ నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 42% బిసిల రిజర్వేషన్ కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు, భారత జోడోయాత్రలో రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులాలు వారిగా సర్వే చేపించి రాష్ట్రంలో బీసీలు ఎంత శాతం ఉన్నారో చెప్పడం జరిగిందని, అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి అలాగే మంత్రి వర్గానికి, మా ప్రాంత ఎమ్మెల్యే అయినటువంటి ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రుద్రంగి మండలం వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం రుద్రంగి మార్కెట్ డైరెక్టర్‌లు. ఇందూరు మధు, ఈసరి శ్రీనివాస్, మర్రి కృష్ణ,శంకర్ నాయకులు పులి సత్యం, గొట్టే ప్రభాకర్, దారం చంద్రం, గోలపు శ్రీనివాస్,బాణాల రవీందర్ రెడ్డి, దాసు, లక్ష్మణ్, రవి, అజయ్ ధర్మపురి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు ఎగ్జామ్స్ మెటీరియల్ పాడ్స్,స్కేలు,పెన్నులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ శరత్ చంద్ర గారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలపడం జరిగింది అదేవిధంగా సేవా సమితి గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి ఉన్నతమైన పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వివేకానంద సేవ సమితి సభ్యులు పత్తిపాక శ్రీనివాస్, కొడకంటి గంగాధర్,లోకొజు సతీష్, దురిశెట్టి రాజు,పంచెరుపుల దివ్య సాగర్,పాటి సుధాకర్,గొల్లపెల్లి సాయికృష్ణ,మూడపల్లి ముఖేష్, మోతుకుపెల్లి మధు,పత్తిపాక మల్లయ్య, గుర్రం నరెందర్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పాలనలో అధ్వాన్నంగా గురుకులాలు

**- బిఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్, జిందం చక్రపాణి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గురుకులాలు అద్వాన్నంగా మారాయని సిరిసిల్ల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ ఆరోపించారు. మంగళవారం కుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన గురుకుల పాఠశాల విద్యార్థిని గొట్టేముక్కల సువర్ణను జిల్లా ఆసుపత్రిలో బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో కుక్కలు స్వైర విహారం చేయడం శోచనీయమన్నారు. 5వ తరగతి బాలిక పై గురుకుల పాఠశాలలోనే కుక్క తీవ్రంగా దాడి చేసి కరవడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమైందని వారు విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో గురుకులాలను అత్యుత్తమ విద్యా కేంద్రాలుగా నిర్వహిస్తే, కాంగ్రెస్ పాలనలో మాత్రం విద్యార్థులకు కుక్కల నుండి కూడా రక్షణ లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. దాడిలో తీవ్రంగా గాయపడ్డ గొట్టేముక్కల సువర్ణను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అవసరమైతే చిన్నారికి అత్యుత్తమ వైద్య సేవల కోసం హైదరాబాద్ తరలిస్తే,వైద్య ఖర్చులను భరించేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలి

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత**

**సూర్య కోనరావుపేట**



వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలను అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత సిబ్బందికి సూచించారు. మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు, ధర్మారం, కొలనూర్ గ్రామాల్లోని హెల్త్ సబ్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో ఎన్సీడి సమీక్ష నిర్వహించి,ఎల్సిడిసి సర్వే,ఆరోగ్య కార్యక్రమాలు పూర్తి స్థాయిలో అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనిత, మండల వైద్యాధికారి డాక్టర్ వేణు మాధవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులు బంధువులు ధర్నా..

**సూర్య బోయినపల్లి**



సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో సునకాని మల్లేశం మృతి చెందారు. ట్రాక్టర్ డీ కొనడంతోనే మృతి చెందాడని మృతిని బంధువులు ఆరోపిస్తూ మృతుని కుటుంబానికి న్యాయం జరగాలని అంబేద్కర్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిం చారు. దాదాపు 5 గంటల నుండి ధర్నా చేశారు.రూలర్ సీఐ, స్థానిక ఎస్సై సంఘటన స్థలాన్ని చేరుకుని నచ్చజెప్పే ప్రయత్నాలు చేశారు. మల్లేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు అంత్యక్రియలు చేయనియమని మృతిని తరుపు బంధువులు, స్నేహి తులు డిమాండ్ చేయగా. మృతురాలి భార్య గంగ జల వారి కొడుకు కూతురుతో నడి రోడ్డుపై ఎండలో బైఠా యించి న్యాయం చేయాలని బోర విలపిస్తూ ఉన్న తీరు పలువురిని కల చివేస్తుంది. వేములవాడ రూరల్ సి ఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్‌లు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## మానేరు కుడి కాలువను పరిశీలించిన ఈఈ

**సూర్య,ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎగువ మానేరు కుడి కాలువ పై నిర్మాణం చేస్తున్న సిసి రోడ్డు పనులు కొద్ది రోజుల క్రితం ఆ ప్రాంత రైతులు కాలువ నుండి ఐదు ఫీట్లు వదిలి సీసీ రోడ్డు వెయ్యాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయగా అట్టి సీసీ నిలుపుదల చేశారు.మంగళవారం ఈఈ అమరేందర్ రెడ్డి, డిఈ రవికుమార్ కాల్వపై పోసిన సిసి రోడ్డును పరిశీలించి కాల్వ నుండి 5 ఫీట్లు వదిలి సీసీ వేసుకునేల చూడాలని ఇరిగేషన్ డిఈ ఎఈ వర్క్ ఇన్స్పెక్టర్కు తెలిపారు. పంచాయతి రాజ్ ఏఈకి ఐదు ఫీట్లు వదిలి సిసి వేయాలని ఆదేశాలు చేస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డిఈ రవికుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, రైతులు మీసా శంకర్, దేవరాములు తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో ఉచిత వైద్య శిబిరం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్ 17వ వార్డులో తాజా మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడీకవర్ హాస్పిటల్, కరీంనగర్ వారి సహకారంతో మంగళవారం నిర్వహించిన ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో రోగులకు బి.పి, షుగర్, ఈ.సి.జి, లాంటి వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు, జనరల్ ఫిజిషియన్ వైద్య పర్యవేక్షణ జరిగిన ఈ వైద్య శిబిరంలో అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మెడీకవర్ హాస్పిటల్ సిబ్బంది, తాజా మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్, మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, వార్డు సభ్యులు గుర్రాల నర్సింలు, శ్రీపతి సురేష్, సింగం శరత్, పులి క్రాంతి, బింగి తిరుపతి లతోపాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య గొల్లపల్లి**

గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని కలెక్టర్ బి సత్య ప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపీ సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు



ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని ఆరా తీశారు. ఆర్యోగ మహిళా కేంద్రంలో భాగంగా ప్రతి మంగవారం రోజున మహిళలకు ఉచితంగా అందించే 6 రకాల వైద్య పరీక్షలను థైరాయిడ్ క్యాన్సర్ ఆస్తమా వంటి పరీక్షలు ఎలా చేస్తున్నారో ఎన్ని చేస్తున్నారు డాక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి ఆవరణలో ఉన్న పాత భవనాన్ని సందర్శించి పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని ఆసుపత్రి ఆవరణలోని వున్న పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసుధన్, జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లకు చట్టాలపై శిక్షణ తరగతులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**


జగిత్యాల మండల ఐకేపీ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం గ్రామ సమాఖ్య అసిస్టెంట్ లకు,గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లకు మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ ఆధారిత అక్రమ రవాణా వంటి అంశాలు, ఎలా బయట పడాలి,మోసపోకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి,అలాంటి నేరాలకు ఎలాంటి చట్టాలు ఉన్నాయి, విధించే శిక్షలపై ఒక్కరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గ్రామీణా పేదరిక నిర్మలన సంస్థ హైదరాబాద్, ప్రజ్వల సంస్థ సహకారంతో గ్రామాల్లో ఐకేపీ వి.ఓ.ఏ.ల ద్వారా మానవ అక్రమ రవాణా ఎలా అరికట్టవచ్చు అనే అంశంపై లోతైన అవగాహన మహిళలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం, నేరాలను అరికట్టడంలో సహాయ సహకారాలు అందించాలానే అంశంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని,గ్రామ స్థాయిలో గ్రామ




సమాఖ్యలు, వి.ఓ.ఏ.లు, పోలీస్ విభాగం, చైల్డ్ లైన్,సఖి సెంటర్ లాంటి వారితో కలిసి పనిచేసి బాధితులకు రక్షించేందుకు ముందుకు వెళ్లడం జరుగుతుంది.సఖి సెంటర్ జిల్లా కేసు సహాయకురాలు ఏ.శారద మానవ అక్రమ రవాణా, లైంగిక అక్రమ రవాణా, భాదితురాలిపై లైంగిక అక్రమ రవాణా ప్రభావం,సైబర్ ఆధారిత మానవ అక్రమ రవాణా తదితర అంశాలు ఎలా జరుగుతున్నాయి,వాటిని ఎలా అరికట్టాలి, ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలు, బాధితులకు,వారి కుటుంబాలకు ఎలాంటి న్యాయం చేకుర్చుబడతాయి, చట్టాలు ఎలా ఉన్నాయి,ఎలాంటి శిక్షలు అమలు అవుతాయి అనే అంశాలు మాట్లాడటం జరిగింది. జిల్లా లీడ్ బ్యాంక్ కౌన్సిలర్ మధుసూదన్ మాట్లాడుతూ సైబర్ నేరాలు,దాని ద్వారా అక్రమ రవాణా, విదేశాల మోజులో ఆశ కల్పించి మనుషులను అమ్మి మోసం ఏ విదంగా జరుగున్నాయి, వాటి నుండి ఎలా జాగ్రత్తగా ఉండాలి అనే అంశాలను తెలియ జేయడం జరిగింది. డిపియం వనజ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికి తెలియజేసి అవగాహన కల్పించాలని అన్నారు.డిపియం వనజ,ఎపియం వి.గంగాధర్, సఖి సెంటర్ నిర్వాహకులు శారద, భాగ్యలక్ష్మి, సి.సి.లు పి.గంగారాం, బి.రవీందర్, బి. మరియా,పి.విద్యాసాగర్, జి.శ్రీనివాస్, రెండు మండలాల అధ్యక్షురాళ్లు యం.సత్తవ్వ, డి.గంగ భావని, సిబ్బంది పద్మ,అశోక్,రెండు మండలాల్లోని అన్ని గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు,వి.ఓ.ఏ లు తదితరులు హాజరయ్యారు.

## కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరసన దీక్ష

**సూర్య ఎండపల్లి**



మండలంలో రోజురోజుకు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని రిలే నిరాహార దీక్ష కొనసాగుతున్నాయి,ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ బిల్లుకు చట్ట బద్ధతా కల్పించిన తర్వాత నే ప్రభుత్వ ఉద్యోగ నియామకాల ప్రక్రియను చేపటాలని, అప్పటివరకు, ప్రభుత్వం చేపట్టే నియామకాలు నిలిపివేయాలని, ఉమ్మడి వెల్గటూర్ ఎంఆర్పిఎస్ మండల శాఖ అధ్యక్షులు చెన్న కుమార స్వామి ఆధ్వర్యంలో రాజారాంపల్లి గ్రామంలో నాలుగు రోజులుగా రిలే నిరవధిక నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కన్వీనర్ వినయ్, ముంజంపల్లి ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చొప్పదండి భూమయ్య, లింగంపల్లి నవీన్, తాడూరి సాయి, దొనకొండ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణం ప్రారంభించిన డి ఆర్ డి ఓ రఘు వరుణ్

**సూర్య మల్యాల**

మల్యాల మండల కేంద్రం లోని ఐకేపీ కార్యాలయంలో మంగళ వారం ధరణి ఎఫ్ పి ఓ ద్వారా ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణం ను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాఘ వరుణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వం అందించే కార్యక్ర మంలో చురుకుగా పాలు కొంటు వివిధ కార్యక్రమాలు చేపట్టి మహిళ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ ఏ పి డి చరణ్ దాస్, ఎంపీడీఓ స్వాతి, తాహసిల్దార్ మునిదర్, మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, డీపీఎం వెంకటేష్, విజయ భారతి, ఏపీఎం రాజయ్య, హుస్సేన్, ప్రెసిడెంట్ అంజలి,ధరణి ప్రెసిడెంట్ మానస, మెటపల్లి ప్రెసిడెంట్ సీఈఓ శ్రీధర్, CCకృష్ణ మోహన్, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాలుకొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో చిన్నారి పుట్టినరోజు వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని శివాజీవాడ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారి జోషిక పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల సిడిపిఓ మమత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల పుట్టినరోజు వేడుకలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహిస్తూ చిన్నారులు అంగన్వాడి కేంద్రాలకు భయం లేకుండా వచ్చే విధంగా తయారు చేస్తామని తెలిపారు. ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తామని తెలిపారు. చిన్నారులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా వారిని పాఠశాలకు సంసిద్ధులను చేసే విద్యాబోధన అంగన్వాడి కేంద్రాలలో ఉంటుందని తెలిపారు. ఆటపాటల విద్యతో పాటు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తూ ఆరోగ్య సలహాలు ఇస్తామని తెలిపారు. తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలలో అందించే అన్ని రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కవితరాణి, అంగన్వాడీ టీచర్ రామాలక్ష్మి, నీల వేణి, దయావతి తదితరులు పాల్గొన్నారు.



## బిసి బిల్లు ఆమోదంతో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

**సూర్య-కథలాపూర్**



అసెంబ్లీలో బిసి బిల్లు ఆమోదం పొందడంతో మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు చేసుకున్నారు. అసెంబ్లీలో బిసి బిల్లు ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణ రెడ్డి, పీసీసీ కార్యవర్గ సభ్యులు తోట్ల అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్,సీనియర్ నాయకులు చెదలు సత్య నారాయణ, వెలిచాల సత్య నారాయణ, మార్కెట్ కమిటీ సభ్యులు ఎండి హాఫిజ్, కారపు గంగాధర్, వాకిటి రాజారెడ్డి, ఆకుల శంకర్,వర్ధినేని లింగా రావు, న్యావ నంది శేఖర్, బజాజ్ మహేష్ తదితరులు ఉన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేలా చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య గొల్లపల్లి**



చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం గొల్లపల్లి మండల లోత్తునూరు గ్రామం, వెల్గటూర్ మండలం కుమ్మరపల్లి గ్రామంలో డి-64, 53, డిస్ట్రిబ్యూటరీ టైలింగ్ కెనాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కెనాల్ ఆవరణలోని ఉన్న పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని దాని కోసం కావాల్సిన మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో మధు సుధను, ఇరిగేషన్ ఈ,ఈ ఖాన్,తహశీల్దారు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కొండగట్టులో గుర్తుతెలియని మృతదేహం లాభ్యం

**సూర్య మల్యాల**



ముత్యంపేట గ్రామ శివారులో గుర్తు తెలియని, కుళ్ళిపోయిన స్థితిలో ఉన్ మృతదేహం లభ్యమైంది. కొండగట్టు కింద గల తుమ్మ చెరువు వద్ద గల ఒర్రెలో మృతదేహం ఉన్నట్టు అటువైపు వెళ్లిన వ్యక్తులు ముత్యంపేట కారోబార్ పైడిపల్లి రాజేశ్వర్‌కు తెలిపారు. రాజేశ్వర్ స్థానిక పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కుళ్ళిపోయిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించారు. కారోబార్ రాజేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తునట్టు మల్యాల ఎస్సై నరేష్ తెలిపారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన మతలాపురం రాజం (55) అప్పుల బాధతో మంగళవారం గ్రామ శివార్లలోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్టు జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు. వ్యవసాయం చేస్తూ జీవించే మృతుడు అప్పులు ఎక్కువ కావడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డట్టు మృతుని కొడుకు మతలాపురం మల్లేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేపట్టారు. మృతుని కుటుంబాన్ని మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత పరామర్శించారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
బుధవారం 19 మార్చి 2025 

## ఏఐ ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష -ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య-గోదావరిఖని**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత విద్యా బోధన చేపట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ పట్టణంలోని గాంధీ పార్క్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం ఎంపిపిఎస్ స్కూల్, ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఏఐ విద్యా బోధన కోసం ఆయా పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ లను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ను వినియోగిస్తూ విద్యార్థులను ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన ప్రారంభించాలని అన్నారు. విద్యార్థులకు నేర్చుకునే అనుభవం దక్కేలా చూడాలని చెప్పా



రు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా జిల్లా పరిధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు ఏఐ సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రవేశ పెట్టిందని, పెద్దపల్లి జిల్లాలో 20 ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు కింద ఏఐ విద్యాబోధనను ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఏఐ కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని, విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏఐ కోర్సులు రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాలు పెంచేలా ఏఐ ను వినియోగించడం జరుగుతుందని వివరించారు. పిల్లలు తెలుగు, ఆంగ్లం బాగా చదివి, రాసేలా, గణిత అంశాల్లో పట్టు సాధించేలా చూడడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రతి పాఠశాలలో ఇంటర్నెట్ సదుపాయంతో కంప్యూటర్లను ఏర్పాటు చేస్తారని, వెనుకబడిన విద్యార్థులను బ్యాచ్ గా ఎంపిక చేసి, తెలుగు ఆంగ్లం, గణితంలో ఏఐ ద్వారా తయారు చేసిన పాఠాలు బోధిస్తారని చెప్పుకొచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఏ.ఏం.ఓ డాక్టర్ పిఎం.షేక్, ఇతర అధికారులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

### -మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని కాల్వ శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల మహేష్ అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ట్విన్నింగ్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాలను అనుసరించి, జిల్లా విద్యాధికారిని మాదవి సూచనల మేరకు పెగడపల్లి ఉన్నత పాఠశాల సముదాయ పరిధి లోని ప్రాథమికొన్నత పాఠశాలల సమ్మిలిత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముందుగా పెగడపల్లి ఉన్నత పాఠశాలకు విచ్చేసిన మండల విద్యాధి



కారి సిరిమల్లె మహేష్,అంకంపల్లి, మడిపల్లి కాలనీ ప్రాథమికొన్నత పాఠశాలల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పూలగుచ్చాలను అందించి మేళతాలలతో ఘనంగా ఆహ్వానించినారు.తదుపరి పాఠశాలలో డిజిటల్ విధానంలో నిర్వహించబడుతున్న బోధనాభ్యాస ప్రక్రియలను ప్రత్యక్షంగా వీక్షించారు, ప్రయోగశాలను సందర్శించి ఆసక్తితో సంబంధిత అధ్యాపకులను అనేక అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన క్రీడాల్లో ఉత్సాహంగా పాల్గొని, బహుమతులను స్వీకరించి, అల్పాహారం సేవించారు. ప్రభుత్వ పాఠశాలల వైపు పిల్లలను ఆకర్శితులను చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమని మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగైన సదుపాయాలు ప్రభుత్వం మన పాఠశాలల్లో కల్పించిందని ప్రధానోపాధ్యాయులు కోటేటశ్వ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో అంకంపల్లి, మడిపల్లి కాలనీ ప్రధానోపాధ్యాయు లు కడారి నవీన్, కర్నె రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేత

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్దబొంకూర్ లో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెగడ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పిఆర్ ఫౌండేషన్ వాళ్ళు ముందుకు వచ్చి పెన్నులు, పరీక్ష ప్యాడ్ అందించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. పి. ర్ ఫౌండేషన్ వారికి మా పాఠశాల మరియు విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. పి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పెగడ రమేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడమేమో ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని, మంచిగా చదువుకొని ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎల్లవేళల మేము మా ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సలేంద్ర రవి, బడిపాలి స్వమి, మెత్తపెల్లి రాజేశం పాల్గొన్నారు.

## గోదావరి నది నుండి కెసిఆర్ ను కలవడానికి మహా పాదయాత్ర బయల్దేరిన కోరుగంటి చందర్

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చంద్రన్న గోదావరి నది ఎండిపోవడంతో రైతుల ప్రయోజ నార్థం పంట పొలాలకు నీళ్లు లేక త్రాగు సాగునీరు లేక పొలాలు ఎండిపోతుంటే ఈ యొక్క దుస్థితిని వివరిస్తూ గోదావరి నది నుండి కేసీఆర్ కలవడానికి ఎర్రవెల్లి పంహౌష్ వరకు మహాపాదయాత్రగా 180 కిలో మీటర్ల పాదయాత్ర నిన్న బయలుదేరడం జరిగినది ఈరోజు రెండవ రోజు పెద్ద పెల్లి నుండి బయలుదేరు క్రమంలో ఎనిమిదవ కాలనీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చందర్ పూలదండలు వేసి శాలువా కప్పి ఘనంగా సాగనంపడం జరిగినది ఈ పాదయాత్రలో 8వ కాలనీ పట్టణ అధ్యక్షులు మేడిసదయ్య మాజీ కార్పొరేటర్ మండల కిషన్ రెడ్డి పులి రాకేష్ దాసరి బాలరాజు గూడలి రామచందర్ కుమార్ నాయక్ ఓరుగంటి శంకర్ తమ్మనైన కుమార్ ముక్కెర మొగిలి తీగల సుజాత సంధ్యా అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొనడం జరిగినది.

## వృత్తి విద్యా కోర్సులకై దరఖాస్తులు చేసుకోవాలి

### -ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా జిడికె-7 ఎల్ఇపి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రేమేడియేషన్ ప్లాన్ క్రింద వృత్తి విద్య కోర్సుల శిక్షణలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిడికె-7 ఎల్ఇపి ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామలైన వీర్లపల్లి, మారేడుపాక, విఠల్ నగర్, రమేష్ నగర్, అల్లూరు మరియు పోతన కాలనీ గ్రామల ప్రజలకు వృత్తి విద్యా కోర్సులైన మహిళలకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్ అలాగే యువకులకు లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లో శిక్షణ ఇప్పించడం జరుగుతోందని వారు తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన వీర్లపల్లి, మారేడుపాక, విఠల్ నగర్, రమేష్ నగర్, అల్లూరు మరియు పోతన కాలనీ గ్రామల మహిళలు మరియు యువకులు ఈ నెల 24వ తేదీ లోగా ధరఖాస్తులను ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో అందజేయాలని వారు తెలిపారు.

## వివిధ విభాగాలలో నిష్ణాతులైన యాదవులకు ఉగాది పురస్కారాలు

### - పెద్దపల్లి జిల్లా యాదవ చారిటబుల్ ట్రస్ట్, అఖిల భారత యాదవ మహాసభ

**సూర్య మంథని**



పెద్దపల్లి జిల్లాలో వివిధ రంగాలలో నిష్ణాతులైన యాదవులను గౌరవించుకునేందుకు యాదవ చారిటబుల్ ట్రస్ట్, అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జిల్లాలోని యాదవులకు ఉగాది పర్వదినం సందర్భంగా అవార్డులు ప్రధానం చేయనున్నట్లు జిల్లా యాదవ సంఘం నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్ మండలాలలోని యాదవు అందరూ పాల్గొనాలని వారు కోరారు. ఇట్టి ఉగాది పురస్కారాలకు ఈనెల 23వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని, 25వ తేదీన అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని, 30 వ తేదీ ఉగాది పర్వదినం రోజున జిల్లా కేంద్రంలోని రాధా కృష్ణ గార్డెన్, రాఘవాపూర్ లో అవార్డులు అందజేస్తారని, వివిధ విభాగాలైన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సాహిత్య, సాంస్కృతిక రంగ విభాగాలలో,రాజకీయ,స్వచ్ఛంద సేవ, విద్యారంగ, ప్రతిభా పురస్కార విభాగాలలో నిష్ణాతులైన వారికి పురస్కారాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉగాది పురస్కారాల కన్వీనర్ మంద భాస్కర్ యాదవ్, ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, మంథని డివిజన్ యూత్ అధ్యక్షులు కనవేన శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం నాయకులు పర్శ మోహన్,వేముల లక్ష్మణ్, కొడారి మల్లేష్, కాసు తిరుపతి, మాదరవేనా కిషన్, పెరవెన లింగయ్య, కావటి సతీష్,కనగంటి ఓదెలు, చెలుకల యుగేందర్, మర్రి సతీష్ యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరంను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**




ప్రతి ఒక్కరు ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరంను సద్వినియోగం చేసుకోవాలని డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంతో ఈ నెల 20వ తేదీన 8 ఇంక్లైన్ కాలనీలోని సిఇఆర్ క్లబ్ నందు ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి చే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. కావున ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మరియు పరిసర గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్య శిభిరంను వినియోగించుకోవాలని సూచించారు.

### జమిలి ఎన్నికలతో

# దేశం మొత్తం లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు

### - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ బొంతల కళ్యాణ్ చంద్ర

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



వన్ నేషన్, వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) ఎన్నికల నిర్వహణతో సమూల మార్పులు వస్తాయని, లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు చేపట్టడం వల్ల దేశానికి లాభమే తప్ప నష్టం లేదని, పైగా ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వన్ నేషన్, వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కార్యక్రమం మహాత్మా నగర్ లోని శ్రీ తపాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తు, పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయన్నారు. జమిలి ఎన్నికలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్,కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బోనాల మోహన్,అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి,జంగ సునీల్ రెడ్డి,అన్నాడి రమణారెడ్డి,సిరిసిల్ల నర్సయ్య,గొల్లపెల్లి మల్లేశం గౌడ్, జాడి రాజు,వర్ణ దేవేందర్ రెడ్డి,బండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల అభివృద్ధికి బొమ్మ వెంకన్న చేసిన సేవలు మరువరానివి

### - తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మున్నూరు కాపు ముద్దుబిడ్డ, మాజీ శాసనసభ సభ్యులు స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం బొమ్మకల్‌లోని మున్నూరు కాపు వసతి గృహంలో స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ విగ్రహానికి తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ పుల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులను ఒక తాటిపైకి తీసుకువచ్చిన ఘనత బొమ్మ వెంకన్న కు దక్కుతుందని, మున్నూరు కాపులు అందరూ రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు బొమ్మ వెంకన్న సేవలు మరువరావని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. మున్నూరు కాపుల పేదల పెన్నిధి బొమ్మ వెంకన్న అని ప్రజా ప్రతినిధిగా ఎన్నో సంవత్సరాలు రాజకీయ జీవితంలో ప్రజల మన్నలు పొందారని ప్రజా శ్రేయస్సు కొరకు పాటుపడిన మహా నాయకుడు బొమ్మ వెంకన్నని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు పురుమళ్ళ శ్రీనివాస్, విద్యార్థి వసతి గృహం ట్రస్టు చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి నలువల రవీందర్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు బండారు వేణు, ఆకుల నర్సన్న, కోల సంపత్, కొండపల్లి సతీష్,ముప్పిడి బాల కృష్ణ, కర్ర సూర్య శేఖర్, ముప్పిడి సునీల్, కళ్యాడపు ఆగయ్య,దగ్గు మహేందర్ మునిపల్లి పనిత, ముప్పిడి సునీల్, శ్రీధర్, చిందం శ్రీనివాస్, అను రాజ్ కుమార్, దీపక్ ప్రశాంత్, మ్యాడం శివ కాంత్ కుల బాంధవులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన జున్నూతుల కౌసల్య స్మారకార్థం వారి 5 వ వర్ధంతిని పురస్కరించుకొని వారి భర్త జున్నూతుల నారాయణ రెడ్డి, వారి కుమారుడు జున్నూతుల రాఘవరెడ్డి (ఎస్పీజివో) ప్రధానమంత్రి సురక్ష అధికారి, పోతిరెడ్డిపల్లి, బేతిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, సభ్యులు నూనె కుమార్ లు ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ మాట్లాడుతూ నారాయణ రెడ్డి, పిఎంఎస్పీజి ప్రధాన మంత్రి ముఖ్య భద్రత అధికారి రాఘవరెడ్డి కి అభినందనలు తెలుపుతూ విద్యార్థులకు టీవీలకు, సెల్ ఫోన్ లకు ఆకర్షితులు కాకుండా మంచి చదువులు చదువుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, సభ్యులు నూనె కుమార్, పోతిరెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయురాలు నివేదిత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సునీత, చంద్రశేఖర్, శశిధర్, శ్రీధర్, శ్రీనివాస్, లక్ష్మీనర్సయ్య, రమేష్, బేతిగల్ ప్రధానోపాధ్యాయులు కిషన్ రెడ్డి, ఉపాధ్యాయులు అంజయ్య, రాజిరెడ్డి, వీరస్వామి, గంగరాజు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితంగానే స్థానిక సంస్థల్లో విద్యా, ఉద్యోగాలలో42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు శాసనసభ ఆమోదం తెలపడంపై బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్‌కి కృతజ్ఞలతో ఆయన చిత్రపటానికి తెలంగాణ చౌక్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం నాగుల కనకయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు తర్వాత శాసనసభల్లో బీసీ రిజర్వేషన్ల 42 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని కొనియాడారు.పెంచిన 42 శాతం రిజర్వేషన్లను కేంద్రం ఆమోదం తెలపడానికి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర సహాయక హోం శాఖ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ అఖిలపక్ష ఎంపీలతో కలిసి పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టి ఆమోదం అయ్యేలా చూడాలని సమన్వయంగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారాజు రాకేష్ చారి,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జివిస్ ఆనంద్,ఉపాధ్యక్షులు దుంపట్లపల్లి మురళి, బియ్యని తిరుపతి,మహేష్‌తో పాటు బీసీ సంక్షేమ,అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో పెన్నుల పంపిణీ

**సూర్య, చొప్పదండి**



తెలంగాణ శ్రీనివాసల సేవా సంస్థ ఆధ్వర్యంలో చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ సంకల్పంతో జడ్పీహెచ్‌ఎస్ బాలురు,బాలికలకు 100 మందికి ఒక్కొక్కరికి 2 పెన్నుల చొప్పున పంపిణీ చేసారు."సైనికుడికి గన్-విద్యార్థికి పెన్" అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోగులకొండ శ్రీనివాస్,మాడురి శ్రీనివాస్,నలుమాచు శ్రీనివాస్, సిరిపురం శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్,పెంటి శ్రీనివాస్, చిర్ర శ్రీనివాస్, పొన్నం శ్రీనివాస్, కొత్తూరు శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, కనకం శ్రీనివాస్,కట్ట శ్రీనివాస్,చిల్ల శ్రీనివాస్, బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జడ్పీహెచ్‌ఎస్ ఆర్నకొండ పాఠశాల వార్షికోత్సవం

**సూర్య, చొప్పదండి**




మండలంలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వైద్యుల రాజిరెడ్డి హాజరై మాట్లాడుతూ పాఠశాల దశలో విద్యార్థుల స్నేహం చిరస్మరణీయం జీవితాంతం గుర్తుంటుందని అన్నారు. పదవ తరగతి మొదటి మెట్టుగా భావిస్తూ వ్యక్తిగతంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తద్వారా కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు ఇన్చార్జిని శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ఆర్నకొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు అనేక కాంపిటీషన్స్‌లో జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనిపించిన విద్యార్థులకు,ఆ స్థాయికి తీసుకొచ్చిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పనితీరు పట్ల హర్షం వెలిబుచ్చారు. ఇదే ఉత్సాహంతో 10వ తరగతిలో కూడా 100% ఫలితాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మణ్ కుమార్, రాజమౌళి, హరిత, వెంకటేశ్వరరావు తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు వెన్నుముక లాంటి వారు

**సూర్య, వీణవంక**



కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు వెన్నుముక లాంటి వారని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం వీణవంక మండలం వీణవంక గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఒరేం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దాసరపు రాజేశంలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వీణవంక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాబోవు స్థానిక సంస్థలో పార్టీ జెండా ఎగురవేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండి.సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, మార్కెట్ డైరెక్టర్ మాదాసు సునీల్, నాయకులు రాజ్ కుమార్, మోటం శ్రీనివాస్, దాసరపు రమేష్, గోటే శాంతి కుమార్, లొకిని రాజయ్య, ఒరేం భాస్కర్, ఒరేం అఖిల్, ఎండి.రజాక్, హరీష్, ఎండి.అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తుమ్మనపల్లి గ్రామానికి చెందిన బాణాల బక్కారెడ్డికి గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం... బక్కారెడ్డి మోటార్ సైకిల్ పై వస్తుండగా కారు ఢీకొందని, ఈ సంఘటనలో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే చికిత్స నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పనికిరాని పాలకవర్గం
# అధికారులు అవినీతిమయం

**- సెస్ పనితీరుపై ఫిర్యాదుల వెల్లువ**
**- ఈ ఆర్ సి వార్షిక బహిరంగ విచారణలో అసంతృప్తి వ్యక్తం చేసిన వినియోగదారులు**




**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ పాలక వర్గం, అధికారుల పనితీరుపై వినియోగదారులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కల్యాణ మండపంలో 2025, 26 సంవత్సరానికి గాను సవరించిన వార్షిక ఆదాయ ఆవశ్యకత మరియు అంచనా ఆదాయంపై తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఆధ్వర్యంలో బహిరంగ విచారణ జరిగింది. రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ డి నాగార్జున్ అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ విచారణలో వినియోగదారుల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వినియోగదారులకు సరైన సేవలు అందించడంలో అధికారులు, పాలకవర్గం విఫలం అవుతున్నారని పలువురు ఆరోపించారు. రైతుల వద్ద నుండి విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయడం కోసం,పోల్స్ ఏర్పాటుకు డబ్బులు కట్టించుకొని, సంవత్సరాలు గడిచినా అధికారులు పోల్స్ వేయడం లేదని వెల్లడించారు. ప్రశ్నిస్తే వేధింపులకు గురి చేస్తున్నారని, పరపతి ఉన్న వారికి మాత్రమే పనులు చేసి పెడుతున్నారని పలువు రైతులు ఫిర్యాదు చేశారు. ఏళ్ల తరబడి అధికారులు ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారని,వారికి పాలకవర్గ అధ్యక్షులు వంత పాడుతున్నారని వెల్లడించారు. సెస్ సంస్థలో జరిగిన అక్రమాలపై గతంలో వచ్చిన నివేదికలపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. 100 కోట్ల రూపాయల మేర సెస్ నష్టపోయి నట్టు ఆడిట్ రిపోర్ట్ వస్తే వాటిపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. గత పాలకవర్గాలలో జరిగిన అవినీతిపై చర్యలు శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం మీటర్ల మరమ్మత్తు కోసమే మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు చూపించారని ఈ లెక్కన సెస్ లో అవినీతి ఏ మేరకు జరుగుతోందో గమనించాలని రైతులు ఇఆర్సి దృష్టికి తీసుకొచ్చారు.

**- ఫిర్యాదులపై కమిషన్ చర్యలేవి**

గత మూడు సంవత్సరాలుగా విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ చేస్తున్న బహిరంగ విచారణలో అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ వాటిపై చర్యలు తీసుకోవడం లేదని సెస్ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటప్పుడు రెగ్యులేటరీ బహిరంగ విచారణలో తాము ఫిర్యాదులు చేస్తే ఏం లాభం అని వారు ప్రశ్నించారు. కేవలం మొక్కుబడిగా కమిషన్ విచారణ జరుగుతుందని అన్నారు. తాము చాలాసార్లు ఆధారాలతో సహా కమీషన్లకు ఫిర్యాదు చేసిన అధికారులపై చర్యలు మాత్రం లేవన్నారు.

**- సెస్ అగ్నిప్రమాద కారకులను సస్పెండ్ చేయాలి.**

గత సంవత్సరం సెస్ సంస్థలోని కీలకమైన రికార్డు రూమ్ లో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం పై చర్యలు ఎందుకు తీసుకోలేదని వినియోగదారుల ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యాలయంలో టపాసులు కాల్చి అగ్ని ప్రమాదానికి కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**- వినియోగదారుల పట్ల అధికారుల దురుసు ప్రవర్తన**

సహకార రంగంలో నడుస్తున్న సెస్ సంస్థలో అధికారులు వినియోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని రైతులు రెగ్యులేటరీ కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. పనిపై సెస్ కార్యాలయానికి వస్తే గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుందని,కనీసం వినియోగదారులకు కూర్చోవడానికి సరైన సదుపాయాలు కూడా సెస్ పాలకవర్గం కల్పించడం లేదని రైతు దేవయ్య రెగ్యులేటరీ కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. తమ డబ్బులతో నడుస్తున్న సహకార సంఘంలో పాలకవర్గం,అధికారులు జల్సాలు చేస్తూ వినియోగదారులకు మాత్రం కనీస సౌకర్యాలు కల్పించడం లేదని,దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**- బ్యాక్ బిల్డింగ్ రద్దు చేయాలి**

సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమలో ఎస్ఎస్ఐ యూనిట్లకు వేసిన బ్యాక్ బిల్లింగ్ రద్దు చేయాలని పవర్లూమ్ అనుబంధ సంఘాల సమాఖ్య తరపున తాటిపాముల దామోదర్ విజ్ఞప్తి చేశారు. గతంలో వినియోగించుకున్న విద్యుత్తుకు ఇప్పుడు బ్యాక్ బిల్లింగ్ వేయడం ఏమిటని ప్రశ్నించారు. రెగ్యులేటరీ కమిషన్ ఈ విషయంలో చొరవ తీసుకొని బ్యాక్ బిల్డింగ్ రద్దు చేయడం ద్వారా సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**- పవర్ లూమ్ లకు ఉచిత విద్యుత్ అందించాలి**

సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమకు ఊతమిచ్చేలా పవర్ లూమ్ లకు ఉచిత విద్యుత్ అందించాలని ఆసాముల సంఘం నాయకులు కొండ ప్రతాప్ విజ్ఞప్తి చేశారు. పక్క రాష్ట్రాల్లో పవర్ లూమ్ కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారని, అదేవిధంగా సిరిసిల్లలో కూడా ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. ఈ సమావేశంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, డైరెక్టర్లు, సెస్ ఎండి, అధికారులు వినియోగదారులు పాల్గొన్నారు.






# పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపిఎస్

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ ని సందర్శించి స్టేషన్ పరిసరాలు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో స్వాదీనం చేసుకున్న వాహనాల వివరాలు,స్టేషన్ పరిధిలో నమోదుఅవుతున్న,నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు పరిశీలించి,పెండింగ్ కేసులపై అరా తీసి త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నమోదు అయిన కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందిస్తూ,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు.పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు.రికార్డ్ నిర్వహణ,సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,బీట్, పెట్రోలింగ్,సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకొని,బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది,అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఎస్పీ వెంట సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ మొగిలి,ఎస్.ఐ రామ్మోహన్ సిబ్బంది ఉన్నారు.



# ఉద్యోగులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఉద్యోగులు ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా నైపుణ్య అభివృద్ధిని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్లో నిర్వహిస్తున్న డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం పరిధిలోని ప్రాంతీయ శిక్షణ కేంద్రాన్ని ఆధునికరించారు. ఆధునికరించిన ఈ ప్రాంతీయ శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులకు రోజువారి కార్యకలాపాల్లో ఉపయోగపడే ఆధునిక అంశాలను శిక్షణలో చేర్చాలని అన్నారు. నోటింగ్, డ్రాఫ్టింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, పెన్షన్ రూల్స్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రతి ఉద్యోగికి తెలిసి ఉండాలని అన్నారు. కొంతమందిని ఎంపిక చేసి ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడే వీడియో ఎడిటింగ్, ఫోటోషాప్ వంటి వాటిపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. కరీంనగర్ ట్రైనింగ్ సెంటర్ కి పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల నుండి కూడా ఉద్యోగులు శిక్షణకు హాజరవుతున్నందున అంతర్గత ఫిర్యాదుల కమిటీ గురించి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా యూత్ కోఆర్డినేటర్ రాంబాబు, ఏవో సుధాకర్ పాల్గొన్నారు.

# విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా -కుక్కకాటుకు గురైన బాలికకు పరామర్శ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



కుక్క కాటుకు గురై, గాయపడిన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చిన్నబోనాల సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని గొట్టేముక్కల సువర్ణ పై వీధి కుక్క దాడి చేసి గాయపర్చింది. దీంతో విద్యాలయం సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఆ విద్యార్థినిని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని జిల్లా కలెక్టర్ మంగళవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని, పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేయాలని సూచించారు. విద్యార్థినికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని ఆమె తల్లితండ్రులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు.అనంతరం ఆసుపత్రిలోని వార్డులను, బ్లడ్ బ్యాంక్ ను కలెక్టర్ పరిశీలించారు. వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న పేషెంట్లతో మాట్లాడి, వైద్య సేవల తీరుపై వారి అభిప్రా యాన్ని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించ డంలో అలసత్వం ప్రదర్శించకుండా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఆయిల్ పామ్ సాగు పెంపుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఆయిల్ పామ్ సాగు పెంపుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ మొక్కల గ్రౌండింగ్ పై సంబంధిత అధికారు లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సకాలంలో ఆయిల్ పామ్ సాగు వివరాలపై రివ్యూ తీసుకు న్నారు. రానున్న 25-26 సంవత్సరంలో మన జిల్లాలో 3500, ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ సాగుకోసం చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతి పై వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ అధికారులు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. రానున్న 3 మాసాలలో ప్రతి వ్యవసాయ అధికారి తమ మండల గ్రామాల పరిధిలో ఒక్కో వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో 50 ఎకరాల్లో లక్ష్యాన్ని ఏర్పా టు చేసుకొని, దాని సాధన కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేసుకొవా లని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో చివరి ఆయకట్టు వరకు ఎస్సారెస్పీ సాగు నీరు అందని రైతులకు గుర్తించి రైతులను ఆయిల్ పామ్ సాగుకు డైవర్ట్ అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డి.హెచ్.ఎస్.ఓ శ్యామ్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ,లోహియా కంపెనీ సాంకేతిక సలహాదారులు డాక్టర్ రంగనాయకులు టెక్నికల్ అడ్వైజర్ , ఉద్యాన అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి పంచాయితీలో మొక్కల పెంపకం

## - వన మహోత్సవానికి సిద్ధమవుతున్న మొక్కలు

**సూర్య, పాలకుర్తి.**

పచ్చని తెలంగాణ కోసం ప్రభుత్వాలు మొక్కల పెంపకం ద్వారా అనేక ప్రయత్నాలు చేయటం తెలిసిన విషయం. గత ప్రభుత్వం కూడా హరితహారం పేరుతో గ్రామాల్లో లక్షల మొక్కల నాటడం జరిగింది. ఆ కొనసాగింపులో భాగంగానే ఇప్పుడున్న ప్రభుత్వం కూడా అదే దృక్పతాన్ని కొనసాగిస్తుంది. ఇందులో భాగంగానే వచ్చే వర్షాకాలం నాటికి అన్ని పంచాయతీల్లో వీలైనంత మొక్కలు నాటేందుకు ప్రణాళికలను అధికారులు ఏర్పాటు చేశారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో నర్సరీలను నిర్వహిస్తున్నారు. మొత్తం 19 నర్సరీల ద్వారా 1,90,000 మొక్కలను వర్షాకాలం నాటికి అందుబాటులో ఉంచేందుకు అధికారులు ప్రయత్నాలు చేపట్టారు. ఇప్పటికే అన్ని నర్సరీలో మొక్కలు వేపుగా పెరిగి పచ్చగా నాటేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రతి నర్సరీలో పళ్ళ మొక్కలతోపాటు పూల మొక్కలు , రోడ్లకు ఇరువైపులా నీడనిచ్చే మొక్కలను పెంచుతున్నారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో మొక్కలు ఎండల బారిన పడకుండా షెడ్ నెట్స్ ఏర్పాటు



చేసి ఎండ తగలకుండా చూస్తున్నారు. ఉదయం సాయంత్రం నీళ్లు పట్టుతూ మొక్కలను సంరక్షిస్తున్నారు. గత సంవత్సరం మండలంలో 59 వేల మొక్కలను అధికారులు నాటడం జరిగింది. వచ్చే వర్షాకాలం నాటికి గత సంవత్సరం కంటే ఎక్కువ మొక్కలు నాటేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. జూన్ మాసంలో జిల్లా నుండి వచ్చే టార్గెట్లకు అనుగుణంగా మొక్కలు నాటేందుకు ఇప్పటి నుండే అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రతి నర్సరీలో ప్రస్తుతం 90 శాతం మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఆయా పంచాయతీల కార్యదర్శి నిరంతరం నర్సరీల మీద ఫోకస్ పెట్టి ప్రత్యేక శ్రద్ధ కనబరచడం జరుగుతుంది. ఈజీఎస్ నిధుల ద్వారా నర్సరీల ఏర్పాటు జరుగుతుంది. మొక్కలు నాటే కాలానికి పంచాయతీ కార్యదర్శులు టార్గెట్ కనుగుణంగా మొక్కలను అందివాల్సి ఉంటుంది కాబట్టి ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శి నర్సరీల మీద ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తున్నారు. అయితే మరోవైపు అధికారులు మాత్రం గతంలో నాటిన మొక్కల సంరక్షణను సరిగ్గా చేపట్టలేదు అనేటువంటి విమర్శలు కూడా లేకపోలేదు. అప్పటి టార్గెట్లకు అనుగుణంగా మొక్కలు నాటినప్పటికీ చాలా చోట్ల మొక్కల పెరుగుదల లేకపోవడం కొన్ని చోట్ల చనిపోవడం జరిగింది. అయితే అధికారులు వర్షాకాలానికి ముందే ఈ ప్రాంతా లను గుర్తించి మళ్లీ మొక్కలు నాటాలే అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పలు గ్రామపంచాయతీ అంతర్గత రహదారులలో చాలా చోట్ల మొక్కలు కనుమరుగైన దాఖలాలు ప్రస్తుతం కనబడుతున్నాయి. వీటన్నిటిని ఇప్పుడే అధికారులు గుర్తించాల్సిన అవసరము ఉన్నది. మానవ జాతి మనుగడకు ఆక్సిజన్ అందిస్తున్నటువంటి ఈ మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మన అందరి పైన ఉన్నందున వాటి సంరక్షణకు మన వంతు ప్రయత్నాలు కూడా చేయడం ఎంతైనా అవసరం

# రానున్న మూడు నెలలు థర్మల్ కేంద్రాలకు సరిపడా బొగ్గు రవాణా చేయాలి

**-విద్యుత్ డిమాండ్ కు తగినట్లుగా బొగ్గు ఉత్పత్తి, రవాణా పెరగాలి -అన్ని గనుల్లోనూ వేసవి జాగ్రత్తలు పాటించాలి**

**-ప్రతి ఉద్యోగి 8 గంటల పాటు పని చేసేలా చర్యలు తీసుకోండి**

**-కార్బన్ డై ఆక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ట్రయల్ రన్ విజయవంతం పై హర్షం**

**-అన్ని ఏరియాల జీఎంలకు సీఎండీ నేనావత్ బలరాం ఆదేశం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ తో పాటు దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా పెంచాలని సంస్థ సీఎండీ నేనావత్ బలరాం పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందరూ జీఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సింగరేణితో ఇంధన ఒప్పందం ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు రోజుకు కనీసం 50 రేకుల వరకు బొగ్గును రవాణా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రక్షణతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. అలాగే ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అన్ని గనుల్లోనూ వేసవి జాగ్రత్త చర్యలను పాటించాలన్నారు. ముఖ్యంగా చల్లటి నీటిని అందుబాటులో ఉంచడం, మజ్జిగ సరఫరా కు ఏర్పాట్లు చేసుకోవడం, రెస్టు షెల్టర్ల వద్ద కూలర్లను , అన్ని యంత్రాల్లో ఏసీ సరిగా పనిచేస్తుందా? లేదా? పరిశీలించాలన్నారు. రానున్న మూడు నెలల్లోనూ విద్యుత్ డిమాండ్



ఎక్కువగా ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి, రవాణాకు విఘాతం కలగకుండా అన్ని కాంట్రాక్టులను ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఏడాది నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను ముందే చేరుకున్న కిష్టారం ఓసీ, పీకే ఓసీ-4, జీడీకే-5 ఓసీ, ఆర్జీ ఓసీ-2, ఆర్ కే -6 ఇంక్లైన్, ఆర్కే న్యూ టెక్, ఎస్సారెస్పీ ఓసీ-2 గనుల అధికారులు, కార్మికులకు అభినందనలు తెలిపారు. కంపెనీ ఆస్తుల పరిరక్షణకు ఎస్టేట్స్, రక్షణ విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఆక్రమణలు చేస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంపెనీలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి కూడా భోజన విరామం మినహా మిగిలిన 8 గంటల సమయాన్ని పూర్తిగా కంపెనీ అభివృద్ధికి, ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేసేలా ప్రతి ఒక్క అధికారి చైతన్య పరచాలని పునరుద్ఘాటించారు. డ్యూటీల విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నా, మస్టర్ పడి బయట తిరుగుతున్నట్లు తెలిసినా వారిపై వెంటనే క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వాళ్ళు ఎవరైనా సరే ఉపేక్షించొద్దన్నారు. కంపెనీ మరో వందేళ్లు మనుగడ సాగించాలంటే పని సంస్కృతి మరింత మెరుగవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్టీపిపిలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన కార్బన్ డై ఆక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ట్రయల్ రన్ విజయవంతం అవడం పట్ల సీఎండీ హర్షం వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లోనే పూర్తిస్థాయిలో మిథనాల్ ఉత్పత్తి చేసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈఅండ్ఎం), ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), ఈడీ (కోల్ మూమెంట్)ఎస్.డిఎం.సుభాని, జీఎం(సీపీపీ) ఐత మనోహర్, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్య

**సూర్య, పాలకుర్తి.**

మండలంలోని బసంత్ నగర్ మారుతి నగర్ కు చెందిన ఆరే అజయ్( 24 )అనే యువకుడు సోమవారం సాయంత్రం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అజయ్ గత కొన్ని సంవత్సరాల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని అన్నారు ప్రతి ఐదు పది నిమిషాలకు ఒకసారి పడిపోయేవాడని వారన్నారు. దీనికి తోడు గత వారం పది రోజుల నుండి మరింత అనారోగ్యానికి గురయ్యాడని వారన్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో అజయ్ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తండ్రి లక్ష్మయ్య వివరించాడు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను గుర్తించిన సిఈఐఆర్ పోర్టల్

**-కమాన్పూర్ ఎస్ఐ కె.ప్రసాద్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలానికి చెందిన మేడగోని రాజశేఖర్ పోగొట్టుకున్న సెల్ ఫోన్(ఒప్పో రెనో)ను సిఈఐఆర్ పోర్టల్ గుర్తించిందని కమాన్పూర్ ఎస్ఐ కె.ప్రసాద్ తెలిపారు. ఎస్ఐ కె.ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మేడగోని రాజశేఖర్ తన సెల్ ఫోన్ పోయిందని సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసారని, వారి యొక్క మొబైల్ ఫోన్ ను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వెంటనే వాటిని స్వాధీనం చేసుకో వడం జరిగిందని తెలిపారు. మొబైల్ ఫోన్ బాధితుడిని పిలిచి పోలీస్ స్టేషన్ లో అందజేయడం జరిగింది. ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్న ఎడల వెంటనే అట్టి వివరాలను సిఈఐఆర్ ఫోర్టల్ లో నమోదు చేస్తే అట్టి ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుందని, అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్ లో అందజేయగలరని ఎస్ఐ కె.ప్రసాద్ తెలిపారు. సెల్ ఫోన్ అప్పగించినందుకు బాధితుడు పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# నిత్యం సేవ చేయడమే మా లక్ష్యం

**-తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య**

**-తండ్రి అత్తమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు**

**సూర్య, సెంటినరీ కాలనీ**




పేద ప్రజలకు నిత్యం సేవ చేయడమే మా లక్ష్యం అని ముత్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. మంగళవారం రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో గోదావరిఖని మంథని ప్రధాన రహదారిపై లావణ్య నాగరాజు తండ్రి కన్నం బొందయ్య అత్తమ్మ రామగిరి నంబమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాల్లో ఉన్నా లేకున్న ఎల్లవేళలా ప్రజలకు సేవ చేయడమే మా కర్తవ్యం అని వేసవిని దృష్టిలో పెట్టుకొని బాటసారిలకు దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని లావణ్య తెలిపారు. తాము పదవిలో ఉన్న లేకున్నా ప్రజా సేవ చేయడమే తమ మొదటి కర్తవ్యం అని అన్నారు.. త్రాగునీరు అందించడం గొప్పదానమని దాహార్తి తీర్చడం మహా పుణ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# భూములు ఇవ్వమని అధికారులను అడ్డుకున్న రైతులు

**-రత్నాపూర్ లో 4 గంటలు హై డ్రామా**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి ఖిల్లా శివారులోని మేడిపల్లి శివారులోని భూములు ఇవ్వలేమని రత్నాపూర్ రైతులు తేల్చి చెప్పారు. మంగళవారం మంథని ఆర్డీవో కాసనబోయిన సురేష్, కరీంనగర్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ జోనల్ మేనేజర్ మహేశ్వర్, తహసీల్దార్ పి.సుమన్ లు రామగిరి ఖిల్లా కు భూ పరిశీలనకు వెళ్ళుతున్న క్రమంలో, రైతులు గ్రామంలో వాహనాలకు అడ్డంగా బైఠాయించారు. దీంతో రైతులకు అధికారులకు వాగ్వివాదం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గోదావరిఖని ఏసిపి మడత రమేష్, మంథని సిఐ బి.రాజు, రామగిరి ఎస్ఐ పెట్టం చంద్రకుమార్, ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్, పురుషోత్తం దివ్య, భారీగా పోలీసులు మోహరించారు. సుమారు 4.30 గంటలు రైతులు ఎండలో కూర్చుని రామగిరి ఖిల్లా కు వెళ్లకుండా అడ్డుకున్నారు. మేడిపల్లి శివారులో పట్టా, అసైన్డ్ భూములు 203.30 ఎకరాలు, ప్రభుత్వ భూములు 39 ఎకరాలను ఇండస్ట్రియల్ పార్క్ కొరకు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో రైతులు తమ భూములు ఇవ్వలేమని అధికారులకు తేల్చి చెప్పారు. దీంతో ఆర్డీవో కాసనబోయిన సురేష్, ఎసిపి మడత రమేష్ నచ్చ చెప్పిన రైతులు వినలేదు. దీంతో అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు వెంటనే చెల్లించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యాల రావు మరియు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. సెంటినరీ కాలనీ లో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కన్నూరి రామచంద్ర ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యాలరావు, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిపెల్లి రవీందర్ లు హాజరై మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పనిచేయుచున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి పెండింగ్ లో ఉన్న గత నాలుగు నెలల జీతాలు, కార్మికులకు విధిగా రావాల్సిన బెల్లం, చెప్పులు, నూనె ప్రతి నెల ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్మికులు బి.కనకయ్య, సిహెచ్.శంకర్, సాగర్, లింగయ్య, అన్వర్, నయన్, పోదామా రాధమ్మ, కొమరమ్మ, శ్రావణ్, తదితర సిబ్బంది మరియు అన్ని గ్రామ పంచాయతీల్లో పని చేయుచున్న కార్మికులందరూ పాల్గొనడం జరిగింది.

# హుండీ లెక్కింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సుందిళ్ల శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు గురువారం రోజు ఉదయం 10.00 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి రాజ్ కుమార్ తెలిపారు. కావున భక్త జనులందరూ ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమం లో పాల్గొనగలరని ఆయన కోరారు.

# వివాదాల సుడిగుండంలో కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ

## -కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీలో ముదిరి పాకాన పడుతున్న విభేదాలు

## -కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘర్షణలు.. తోపులాటలు.. దాడులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాష్ట్రంలో క్రియాశీలక మంత్రి గా వ్యవహరిస్తున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి సొంత నియోజకవర్గమైన మంథనిలోని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తరుచు వివాదాల్లో చిక్కుకుంటూ వార్తల్లో నిలుస్తున్నారు. ఈ వ్యవహారం ఆ పార్టీకి తలనొప్పిగా మారిం దనే చర్చ సర్వత్రా కొనసాగుతుంది. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల వేళ కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు పొడచూపాయి. ఆ నాటి నుండి నేటికీ సరికొత్త మలుపులు తిరుగుతూ.. ఆ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఘర్షణలు చోటు చేసుకోవడం.. ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం.. ఇతరులతో వివాదాలు పడడం.. ఆధిపత్యం కోసం రెండు వర్గాల వారు వేర్వేరుగా కార్యక్రమాలు చేయడం పరిపాటిగా మారింది. ఈ వర్గ పోరు వ్యవహారం మంత్రి వద్దకు వెళ్లిన పరిష్కారానికి నోచుకోకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఈ వర్గపోరు వ్యవహారం ఇలా ఉండగా.. తాజాగా ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి వారే ఘర్షణలు పడుతూ.. తోపులాడుకుంటూ.. చెయ్యి చేసుకునే పరిస్థితులకు దారి తీస్తుంది. ఇలాంటి ఘర్షణలు చోటు చేసుకోవడం.. పోలీసు స్టేషన్లకు వెళ్లి పిర్యాదులు చేయడం.. కేసులు నమోదు కావడం అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు షరా మామూలుగా మారుతుంది. కమాన్ పూర్ మండల కేంద్రంలో ని ఎస్. బీ. ఐ బ్యాంక్ ముందు ఇద్దరి కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ తో పాటు మరో ఇద్దరి నాయకుల మధ్య చేయి చేసుకున్న వ్యవహారం, అలాగే తాజాగా ఓ మహిళ కాంగ్రెస్ నాయకు డిపై చెయ్యి చేసుకున్న సంఘటన తో పాటు ఓ కాంగ్రెస్ నాయకుడి ఇంటికి వెళ్లి ఓ ఇద్దరు కాంగ్రెస్ నాయకులు ఘర్షణ పడి, దాడి చేశా రనే సంఘటనల వరకు ఏదో ఒక వివాదంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివాదాల సుడిగుండంలో చిక్కుకుంటున్నారు. ఆ పార్టీ పెద్దల పట్టింపు ధోరణి లేకపోవడం వల్లనే.. కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీలో నాయకులు ఎవ్వరి ఇష్టానుసారంగా వ్యవహరి స్తున్నారనే గుస గుసలు ఆ కాంగ్రెస్ పార్టీలోనే వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులే కొట్టుకుంటున్న పార్టీ పెద్దలు పట్టించుకోకుండా వ్యవహరించడం శోచనీయం. ఇప్పటికైనా కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలను పరిష్కరించే దిశగా మంథని ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. లేని యెడల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఒకరిపై మరొక రు దాడులు చేసుకునే సంస్కృతి కొనసాగే అవకాశాలు లేకపోలేదు. ఇకనైనా మంత్రి శ్రీధర్ బాబు కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలను పరిష్కరిస్తేనే.. ఆ పార్టీకి మేలు జరుగుతుంది. లేక పోతే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారే అవకాశాలు ఉన్నాయని ఆ కాంగ్రెస్ పార్టీ శ్రేణులే అభిప్రాయ పడుతున్నారు.



# పాఠశాలల సందర్శనతో పిల్లల వైఖరిలో మార్పు

## - కాల్వశ్రీరాంపూర్ ఎంఈఓ సిరిమల్ల మహేష్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

మండలంలోని ఆయా పాఠశాలలను సందర్శించడం వల్ల పిల్లల వైఖరిలో మార్పు వస్తుందని, వారిలో విషయపరిజ్ఞానం పెంపొందుతుందని కాల్వశ్రీరాంపూర్ ఎంఈఓ సిరిమల్ల మహేష్ అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలు జాఫరా?న్ పేట, అంకంపల్లి, మడిపల్లి కాలనీలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ట్విన్నింగ్ కార్యక్రమంలో భాగంగా జడ్పీహైస్కూళ్ళు వెన్నంపల్లి, పెగడప ల్లిలను సందర్శించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన, విశేష బోధనానుభవం కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన చేయిస్తున్నామని, సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యనందిస్తున్నామ న్నారు. తల్లిదండ్రులు వేలాది రూపాయలు డబ్బులు వృధా చేసుకోకుండా తమ పిల్లల్ని ఉచిత నాణ్యమైన విద్యనందించే ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఎంఈఓ కోరారు. అనంతరం రెండు హైస్కూలను సందర్శించిన జాఫరా?న్పేట మడిపల్లి కాలనీ, అంకంపల్లి పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు అక్కడి విద్యా సౌకర్యాలు, చేపడుతున్న నూతన బోధనా రీతులను తెలుసుకున్నారు. తోటి విద్యార్థినీ, విద్యార్థులతో స్నేహానుబంధం పెనవేసుకోగా, ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపారు. రెండు స్కూళ్లలో అనేక అంశాలను పరిశీలించిన వారు కొత్త విషయాలను తెలుసుకున్నారు. పాఠశాలల పరిసరాలను పరిశీలించి పలు విషయాల పట్ల అవగాహన పెంపొందించుకున్నారు. కార్యక్ర మంలో ఎంఈఓ సిరిమల్లె మహేష్, వెన్నంపల్లి, పెగడపల్లి, జాఫరా?న్పేట, మడిపల్లి కాలనీ, అంకంపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సీఆర్పీలు కుంట చందర్, చంద్రకళ, విద్యార్థినీ, విద్యార్థులు, పలువురు పాల్గొన్నారు.



# కష్టపడి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కష్టపడి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అన్నారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్వాలిడేషన్ డిపెండెంట్లు 40 మందికి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వారా 1972 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇతర పరిశ్రమల తో పోలిస్తే సింగరేణి సంస్థలో పని స్థలాలు సమయాలు భిన్నంగా ఉంటాయని, విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని, కావున కష్టించి పని చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డివైపిఎం సత్య బోస్, రాజలింగు (ఒ.ఎస్), బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# మంథని చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు

## - కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి

**సూర్య, మంథని**

మంథని చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు కు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో చివరి ఆయకట్టు ప్రాంతమైన మంథని నియోజకవర్గం లోని మంథని, ముత్తారం, కమాన్ పూర్, రామగిరి మండలంలోని చివరి ఆయకట్టు రైతులకు వరి పొలాలు ఎండిపోకుండా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారని, దీంతో మంథని ప్రాంతానికి ఈ వేసవికాలంలో సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకున్న మంత్రి శ్రీధర్ బాబుకు, అధికారులకు రైతుల పక్షాన సురేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులు కూడా పెద్ద మనసుతో వారి పొలాల్లో సాగునీరు పారాక, చివరి ఆయకట్టు రైతులకు కూడా నీళ్లు వెళ్లేలా సహకరించాలని ఆయన కోరారు.



# గోదావరిని ఎండపెట్టింది కాంగ్రెస్

## మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**సూర్య -పెద్దపల్లి రూరల్**



నిండుకుండలా ఉండవలసిన గోదావరిని ఎండపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ అన్నారు. గోదావరి నుండి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ మహా పాదయాత్ర చేస్తూ మంగళవారం పెద్దకల్వల వద్ద చేరుకోగా ఉద్యమ నాయకుడు సలేంద్ర కొమురయ్య వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట పొలాలకు సాగునీరు అందక ఎండిపోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గోస పట్టించుకునే పాపాన పోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు నారాయణదాసు మారుతి, గాండ్ల భూమేష్ తదితరులు ఉన్నారు.

# పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోండి

## - పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్నులు పంపిణీ

## -10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ. 5 వేలు నగదు బహుమతి

## -మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ధైర్యంగా పరీక్షలను ఎదుర్కోవాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. రామిని రమేష్ స్మారకార్థం ఆయన సోదరుడు రామిని గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నాగేపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్, ఎరేజర్, రబ్బర్, స్కేల్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... చదువుకు మార్పులే కొలమానం కాకూడదు కానీ పోటీ ప్రపంచంలో ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మార్కులు సాధించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పాఠశాలలో చదువుతున్న 24 మంది విద్యార్థులకు 24 మంది 10 జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. 10 జీపీఏ సాధించిన ప్రతి విద్యార్థికి రూ. 5 వేలు నగదు బహుమతి అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు, రైతుబంధు అధ్యక్షుడు మేధరవేన కుమార్ యాదవ్, బీఆరెస్ పట్టణ అధ్యక్షులు గద్దల శంకర్, కాపురవేన భాస్కర్, నాయకులు చెల్మల జవహర్, మేడగోని రాజన్న, వేగోళపు శ్రీనివాస్ కొండవేన ప్రభాకర్, మట్ట రాజు, కాట అనిల్, కొండవేన సుధాకర్, మట్ట ఓదెలు, పంకు, బాలయ్య, మల్యాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన సారయ్య గౌడ్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊషన్న పల్లి గ్రామానికి చెందిన జునుమాల గ ట్టమ్మ, గుడ్ల పల్లె గ్రామానికి చెందిన జంగిటి మల్లమ్మ, లక్ష్మీపురం గ్రామానికి చెందిన పోతరవేన అజయ్ లు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు బాలే సమ్మయ్య, ముష్కే రవి, మేడి అశోక్ గౌడ్, ముస్కు మధుకర్ రెడ్డి,నేదురు రమేష్, అనుముల రాజిరెడ్డి, చీర ఓదేలు, రాణవేన రామస్వామి, కూస సతీష్, జునుమాల రాజ్ కుమార్, కొనకటి శ్రీకాంత్, పోలోజు శ్రీనివాస్, గొడుగు సతీష్, శ్రీకాంత్, రమేష్, కుమార్ తదితరులు ఉన్నారు.

# పెరటితోట పెంపకం పై అవగాహన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో హార్టికల్చర్ పాలిటెక్నిక్, రామగిరిఖిల్లా విద్యార్థులు ప్రారంభించిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం రెండవ రోజు సందర్భంగా పెరటి తోట పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి. నవీన్ కుమార్ హాజరై మాట్లాడారు. ఇంటి దగ్గర ఉన్న స్థలంలో పెరటితోట నిర్మించుకోవడం వల్ల సేంద్రియ కూరగాయలు పండించుకోవచ్చని, అదేవిధంగా అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని కళాశాల తెలిపారు. పెరటి తోట ప్రాముఖ్యతను వివరించి పాఠశాలలో పెరటితోట ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తా...

## - గ్రంథాలయ చైర్మన్ మల్లేశం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ గ్రంథాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయంను ఆయన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పాఠకులకు ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. గ్రంథాలయంలో బాత్రూంలు లేక వచ్చిన పాఠకులు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం చైర్మన్ మల్లేశం మాట్లాడుతూ 1994లో అప్పటి రాజ్యసభ సభ్యులు వి.రాజేశ్వరరావు భవనం నిర్మించారని,



తిరిగి ప్రణవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు తెప్పించి గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, లైబ్రేరియన్ కనక లక్ష్మి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు గూడూరు స్వామి రెడ్డి, నేరెళ్ల మహేందర్ గౌడ్, గంట కిరణ్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్, మిడిదొడ్డి శ్రీనివాస్, అప్సర్, తౌసిఫ్, ప్రజా సంఘాల నాయకుడు వేల్పుల ప్రభాకర్ పాల్గొన్నారు.

**- రిటైర్డ్ ఉద్యోగులకు చేయూత ఇస్తా....**

రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి గ్రంథాలయ సంస్థ తరఫున ఎలాంటి సహాయం అయిన అందించి చేయూతనిస్తానని గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు లు హామీ ఇచ్చారు. హుజురాబాద్ హైస్కూల్ గ్రౌండ్ లో ఉన్న పెన్షనర్స్ భవన్‌ను సందర్శించి వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘ అధ్యక్షులు ఉస్మాన్ భాష, విష్ణుదాస్ గోపాలరావు, జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి బిల్లు ఆమోదం పట్ల చొప్పదండిలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

**సూర్య, చొప్పదండి**

బిసి బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం పట్ల చొప్పదండిలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ లకు స్థానిక సంస్థల్లో,విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం




కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆద్వర్యంలొ స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నంప్రభాకర్ గౌడ్,చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం స్వీట్ల పంపిణీ చేశారు. కార్య క్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, వొల్లల కృష్ణ హరి, మునిగల చందు, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్,తోడేటి డేవిడ్, దుస కైలాసపతి, మావురాపు రాములు, దామెర విద్యాసాగర్ రెడ్డి, మారం శ్రీనివాస్, పెరుమండ్ల రవీందర్, ఈర్ల స్వామి, పెద్ది శ్రీనివాస్, చిలుక సంజీ వ్, కొత్తపల్లి నవీన్ కుమార్, జక్కుల అనిల్ కుమార్, పత్తిపాక నరేష్, అనుమండ్ల సత్యం,బొడిగే తిరుపతి,చీకట్ల గంగారాజు, యామ తిరుపతి, గర్శకుర్తి సునీత, ఎస్కే మస్తాన్, చిల్ల సంతోష్, జహంగీర్, చాంద్ పాషా, పాషా, కనుమల రాజశేఖర్, భీమయ్య, సోమిడి శ్రీనివాస్, గడమల గంగారం, మచ్చ రమేష్, విజయప్రభ, రాజేందర్ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమని, దేశంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టిన వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఇతర మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మంగళవారం సాయంత్రం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంలో ముఖ్యమంత్రి పాత్ర చాలా గొప్పదని, దళిత జాతిలో దేవుడిలాగా నిలిచారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలు మద్దతు తెలపడం అభినందనీయమని



తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం దాదాపు 30 ఏళ్లుగా దళితులు పోరాటం చేస్తున్నారని, ఈ పోరాటంలో అనేక కుటుంబాలు త్యాగాలు చేశాయని పేర్కొన్నారు. కొందరు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాటంలో కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. దశాబ్దాలుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి తెలంగాణ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక బిల్లుతో దళితులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని రాజేందర్ రావు అన్నారు.

# ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య-గోదావరిఖని**



పట్టణ శివారు ప్రాంతమైన వీర్లపల్లి లోని ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సందర్శించి, ఇక్కడ ఉన్న వృద్ధుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమ నిర్వహణ సమస్యల గురించి నిర్వాహకులతో చర్చించి ఆశ్రమ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వహణ తీరును అభినందించిన కలెక్టర్ ఆశ్రమ లబ్ధి దారుల సంఖ్యను 25 నుండి 50కి పెంచాలని సూచించారు. ఈ ఆశ్రమం జిల్లాకే ఆదర్శంగా నిలువాలని, ఆశ్రమానికి అవసరం అయిన మినీ సోలార్ ప్లాంట్ తో పాటు తాత్కాలికంగా అనారోగ్యానికి గురైన వృద్ధులకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్వో ప్లాంట్, అంబులెన్స్ ను ప్రభుత్వం నుండి ఇప్పించేందుకు సహకరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సిడిపిఓ అలేఖ్య పటేల్, ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, సీనియర్ సిటిజన్స్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పిటి.స్వామి, డైరెక్టర్లు గంట సత్తయ్య, సుంక లింగమూర్తి, బట్టల వెంకటయ్య, ఆంకిరెడ్డి రామచంద్రారావు, జాక సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాసరావు (వాసు), ఆశ్రమ ఉద్యోగులు డాక్టర్ ఆనంద్ బాబు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకాలపై అతికివేసిన పేపర్లు తొలగించారు

**సూర్య, సెంటినరీ కాలనీ**





రామగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం పంచాయతీ అధికారులు శిలాఫలకాలపై అతికివేసిన పేపర్లు తొలగించేలా చర్యలు చేపట్టారు. ఈ నెల 15వ తేదీన శిలాఫలకాలపై అతికివేసిన పేపర్లు తొలగించేది ఎవరు అనే వార్త కథనం కు మంథని డివిఎల్ పిఓ కొమ్మెర సతీష్, రామగిరి ఎంపిడివో బద్రి శైలజ రాణి, ఎంపీవో దేవరకొండ ఉమేష్‌లు స్పందించారు. గత నెలలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్‌తో శిలాఫలకాలన్నింటికి పేపర్లు అతికివేసిన విషయం విదితమే. పంచాయతీ సెక్రటరీలను ఆదేశించి గ్రామ పంచాయతీ సిబ్బందిచే శిలాఫలకాలపై పేపర్లను తొలగించారు.

# మురికి కాలువలు శుభ్రం చేయించిన అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ స్టేడియం పక్కన ఉన్న మురికి కాలువను మంగళవారం పంచాయతీ అధికారులు శుభ్రం చేయించారు. రోడ్డు ఎక్కుతున్న మురికి నీరు పట్టించుకునేది ఎవరు అనే వార్త కథనం కు మంథని డివిఎల్ పిఓ కొమ్మెర సతీష్, రామగిరి ఎంఎడివో బద్రి శైలజ రాణి, ఎంపీవో దేవరకొండ ఉమేష్‌లు స్పందించారు. పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్ గ్రామ పంచాయతీ సిబ్బందితో మురికి నీరు శుభ్రం చేయించారు.

# పోలీస్ కమీషనర్‌ను కలిసిన జగిత్యాల ఎస్పీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్‌గా భాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలం ఐపీఎస్‌ని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ మంగళవారంనాడు, కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు కమీషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా నల్లగొండ వినీత ఎంపిక

**సూర్య, ఇల్లందకుంట**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీజీపీఎస్సీ ప్రకటించిన చివరి ఫలితాలలో ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన నల్లగొండ వినీత ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. పేద కుటుంబానికి చెందిన నల్లగొండ స్వర్ణలత- క్రీ.శే. సదానందం యొక్క కుమార్తె అయిన వినిత మొదటి నుండి కష్టపడి చదివి క్లాసులో ఫస్ట్ వస్తు ముందుకు సాగిందని తల్లి స్వర్ణలత అన్నయ్య వినయ్ తెలిపారు. పేద కుటుంబానికి చెందిన యువతి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల పలువురు గ్రామస్తులు అభినందించారు. యువతి చిన్నతనంలోనే తండ్రి సదానందం అకాల మరణం చెందగా తన తల్లి అన్నయ్య కష్టపడి చదివించారన్నారు. తల్లి అన్నయ్య కష్టపడి చదివించి నందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వ కళాశాలలో చదువుకొని ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వినీత వంగర ఏపీ.ఆర్.ఎస్ పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి ఇంటర్ ఎస్.ఆర్ కళాశాలలో, డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో, ఎమ్మెస్సీ పీజీ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేసి, ప్రస్తుతం ఎమ్మెస్సీ సైకాలజీ రెండవ సంవత్సరం చదువుతుందని తెలిపారు.

# స్విమ్మింగ్ పూల్‌ను వినియోగించుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా సిఇఆర్ క్లబ్ లో ఉన్న స్విమ్మింగ్ పూల్ ను పున: ప్రారంభిస్తున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ స్విమ్మింగ్ పూల్ ను ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వినియోగించుకోవాలని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. దీనిలో భాగంగా క్రీడా మైదానాలు, పార్కులు ఆధునీకరించడం మొదలైన కార్యక్రమాలు చేపడుతుందని వారు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం సిఇఆర్ క్లబ్ ఉన్న స్విమ్మింగ్ పూల్ ఈ నెల 18 నుంచి పున: ప్రారంభించినట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య సూచించారు.

## లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియాలోని ఎన్ సిఓఏ క్లబ్ నందు ఆర్జీ-1,2,3, ఏఎల్పీ నాలుగు ఏరియాల లేడీస్ క్లబ్ ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ సతీమణి మాలతి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %ఽ% ప్లానింగ్ మరియు పా) కొప్పుల వెంకటేశ్వర్లు సతీమణి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, గౌరవ అతిథులుగా బండి వనజా వెంకటయ్య, డి.అనిత లలిత్ కుమార్, నరేంద్ర అలివేణి సుధాకరరావు, కొలిపాక లక్ష్మినాగేశ్వరరావు, లలితా గుప్తా, వాణి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నాలుగు ఏరియాల లేడీస్ క్లబ్‌ల సభ్యులు ఎల్.వి.మాలతి- సూర్యనారాయణ, కొప్పుల విజయలక్ష్మి-వెంకటేశ్వర్లుని ఘనంగా సన్మానించారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఎన్నో విజయాలను సాధిస్తున్నారని, సింగరేణి సంస్థలో ఉద్యోగుల బార్యలుగా మన పాత్ర ఎంతో కీలకమైందని కొప్పుల విజయలక్ష్మి-వెంకటేశ్వర్లు అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తు ముందుకు వెళ్లుతున్నారని తల్లిగా, చెల్లిగా, భార్యగా, స్నేహితురాలిగా, కష్టాల సమయంలో ఆత్మీయ నేస్తంగా, ఉద్యోగ, వ్యాపారాల్లో తమకు తామే సాటిగా దూసుకు పోతున్న మహిళ యొక్క గొప్పతనం ఎంత చెప్పినా తక్కువే. అటువంటి మహిళల గొప్పత నాన్ని చెప్పుకోవటానికి మహిళా దినోత్సవం ఒక వేదిక అని ఎల్.వి. మాలతి సూర్యనారాయణ అన్నారు. మహిళలచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్జీ- 1,2,3, ఏఎల్పీ నాలుగు ఏరియాల లేడీస్ క్లబ్ ల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో బిసిలకు 30 వేల కోట్లను కేటాయించాలి

**సూర్య జగిత్యాల అర్బన్**

బడ్జెట్ లో బిసి లకు 30 వేల కోట్లను కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ శాసన సభలో ప్రవేశ పోయే బడ్జెట్ లో బిసిలకు 30 వేల కోట్లను కేటాయించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బిసి లకు 100 కోట్లకు పైగా బడ్జెట్ కేటాయిస్తామని హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలను నామ మంత్రంగానే 6,7 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా చట్టసభల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు పొందేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని వాటిని అమలు జరిగేలా, బిసి లకు సబ్ ప్లాన్ వెంటనే అమలు చేయాలని, బిసి లకు కాంట్రాక్టులో 40 శాతం బిసి రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా, సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, అనుమల్ల సంజయ్ సామ్రాట్, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్యలతోపాటు బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధిని చెక్కుల పంపిణీ

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని రామంచ నవపేట్ గ్రామాలలో చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.సీఎం సహాయ నిధిని అర్హులైన ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని, అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని నవాబుపేట,రామంచ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, వంటకాల సంపత్ రెడ్డిలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దొబ్బలబిక్షపతి, సొసైటీ డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్, బోయిని మల్లయ్య,బోయిని వంశీకృష్ణ,కొండ కనకయ్య, బోయిని దుర్గయ్య, ఠాకూర్ దిలీప్ సింగ్,మేకల రాజేందర్,కంది వేణు కుంభం తిరుపతి,కొంకట రాయమల్లు,కొంకటి బొందయ్య,లోకిని ఎల్లవ్వ, ముంజ రాయమల్లు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సక్రమంగా ఉండటానికి ప్రత్యేక బ్రేకర్లు ఏర్పాటు

**- జిల్లా విద్యుత్ ఎస్ఈ కంకటి మాధవరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యుత్ సక్రమంగా ఉండటానికి ప్రత్యేక బ్రేకర్లు ఏర్పాటు చేశామని పెద్దపల్లి జిల్లా ఎన్.పి.డి.సీ.ఎల్ విద్యుత్ ఎస్.ఈ కంకటి మాధవరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్, బేగంపేట గ్రామాల్లోని సబ్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన బ్రేకర్‌లను ఆయన ప్రారంభించారు. బేగంపేటలో రూరల్, ఎక్స్ప్రెస్ ఫీడర్‌లు, రత్నాపూర్‌లో అగ్రికల్చర్ ఫీడర్‌లను వేరు చేశారు. నాణ్యమైన విద్యుత్ ను అందించడానికే వీటిని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మంథని డిఈ వెగ్గలం ప్రభాకర్, ఏ.డి.ఈ.కనకయ్య, రామగిరి ఏ.ఈ కోరండ్ల మహేందర్ రెడ్డి,సబ్ ఇంజనీర్ కుమ్మరికుంట.సతీష్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సీతాల. శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ అప్పసి. నాగరాజు, లైన్ మెన్ లు ఆకుల శ్రీనివాస్, బంగారు శివకుమార్, ఏ.ఎల్.ఎం లు తిప్పిరిశెట్టి రమేష్, ఈశ్వరోజు ప్రభాకర్, రాకేష్, అంజి, శ్రీనివాస్, చారి, ఆపరేటర్ శ్రీనివాస్ రెడ్డి, సాగర్, అన్‌మ్యాన్‌లు గుండా చందు లక్ష్మణులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఛారిత్రాత్మక నిర్ణయం

**- టీ బీసీ జేఏసీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



బీసీలకు 42 శాతం రిజర్వే షన్ బిల్లు పెట్టి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీ బీసీ జేఏసీ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని,బీసీ సంక్షేమ మంత్రి శాసనసభలో అన్నట్లుగా బీసీ వర్గాలు వెనుక బడిన వర్గాలు కావు. వెన్నెముక వర్గాలేనన్నారు. రిజర్వేషన్ల పెంపుకు రాజ్యాంగ సవరణ చేయించేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. తమిళనాడు లో రిజర్వేషన్లను రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో చేర్చినట్లు తెలంగాణ బీసీ రిజర్వేషన్లను కూడా చేర్చాలని టీ బీసీ జేఏసీ తరపున కేంద్రాన్ని కోరుతున్నాం. పార్లమెంట్ లో ఆమోదం పొంది చట్టసభలు, విద్య,ఉద్యోగ రంగాల్లోని 42 శాతం అవకాశాలు దక్కితే హర్షిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొండా లక్ష్మణ్,కార్యదర్శి ములస్తం శివ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్,ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వెల్మల ప్రకాష్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,లీగల్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ,మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులను ప్రోత్సహించేందుకే మెరిట్ స్కాలర్ షిప్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉన్నత చదువులను ప్రోత్సహించేందుకే సింగరేణి సంస్థ మెరిట్ స్కాలర్ షిప్ అందచేస్తుందని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అన్నారు. మందమరి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెరిట్ స్కాలర్షిప్ చెక్కులను జనరల్ మేనేజర్ జి.దేవేందర్ విద్యార్థి యొక్క తండ్రికి అందజేశారు. కేకే ఓసీపీ గని లో పని చేస్తున్న నూనె సాంబయ్య,(ఈ.పీ ఆపరేటర్) కుమార్తె నూనె పావని గవర్నమెంట్ మెడికల్ కాలేజీ సిద్దిపేట లో ఎంబీబీఎస్ 4 వ సంవత్సరం చదువుతున్న వీరికి, మరియు నూనె జనని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కర్ణాటక సూరత్కల్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న, ఇద్దరు కుమార్తెలకు ఒక్కొక్కరికి రూ.10వేల చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుతున్న ఉద్యోగుల పిల్లలను ప్రోత్సహించేందుకు సింగరేణి సంస్థ ఈ-మెరిట్ స్కాలర్ షిప్‌ను అందజేస్తుందని తమ పిల్లలను ఉన్నత చదువులో దిశగా ప్రోత్సహించినందుకు తల్లి దండ్రులను జనరల్ మేనేజర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య బోయినపల్లి**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదట సారిగా కుల ఘనన నిర్వహించి అసెంబ్లీలో 42 శాతానికి పెంచుతూ బిసి రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలకు బోయినపల్లి మండల కేంద్రంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు చేశారు.ఇట్టి కార్యక్రమంలో బోయిన్పల్లి మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి మండల కేంద్రంలో యం ఆర్ పి ఎస్ నిరసన రిలే దీక్షలు

**సూర్య చందుర్తి**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు చందుర్తి మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తర్రె శంకరయ్య మాదిగ ఆధ్వర్యంలో చేస్తున్న నిరసన రిలీ దీక్షలు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. ఇట్టి కార్యక్రమానికి మాట్లాడుతూ జెడ్పీటీసీ స్థాయి నుండి ముఖ్యమంత్రి వరకు తన ఎదుగుదలకు కారణం మాదిగలే అని అనేక సభల్లో మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకు వచ్చి మాదిగలకు న్యాయం చేయడాన్ని తన నైతిక బాధ్యతగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అయితే ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురాకముందే నోటిఫికేషన్ విడుదల చేసి మరొకసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి ఎస్సీ షెడ్యూల్ 59 కులాలకు సమానత్వం వాటా తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యం ఆర్ పి ఎస్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.